లాంటిది పెళ్ళామే. కాబట్టి పెళ్ళాం మనను కష్టపెట్టకు"

"నాన్సెన్స్! దాని కోర్కెలు ... హెల్! అది నన్నే కీలుబొమ్మలా వాడుకోవాలను కుంటోంది"

"నాన్సెన్సయినా గేనె నంచయినా ఫరవాలేదు. మొగుడు కీలుబొమ్మ అయితే పెళ్ళాం తోలు బొమ్మ. పెళ్ళయిన కొత్తల్లోనే నీ భార్యకీ నీకూ మధ్య అగాథాన్ని పెంచుకోవడం వివేకం కాదు."

"అంటే నా వాళ్ళకి అన్యాయం చేయనా?"

సిగరెట్‌ని యాష్ ట్రేలో దులిపి గుంభనగా నవ్వాడు నంతోష్ రావ్.

"చూడు మూర్తీ ఆడదాని కంటే మగాడు వదేళ్ళయినా పెద్దాడయి ఉండాలనే వాళ్ళు పూర్వం. ఎందుకంటావ్? చెప్పలేవ్లే. లౌక్యం తెలియడానికయ్యా. ఆవిడ 'త్రై' అంటే నువ్వా 'క్రై' మంటే నంసారం చట్టు బండలవుతుంది."

"ఈ సొదంతా ఆపి నేనేం చేయాలో చెప్పండి స్వామీ" అన్నాడు విష్ణుమూర్తి చిరాగ్గా సిగరెట్ డబ్బీ అందుకోబోతూ.

టక్కున దాన్ని లాక్కుని "నెంబర్ వన్.. పెళ్ళాం మీది కోపంతో లేని దురలవాట్లు చేసుకోకూడదు"అన్నాడు.

నరిగ్గా ఐదునిముషాలయ్యాక "మీ చెల్లెలు తన దగ్గర వద్దు అందీ అంటే ఒక మనిషి ఖర్చు అదనం అనేది ఒక పాయింటైతే, మీ ప్రైవసీకి అడ్డు అనేది రెండోది. కాబట్టి అర్జెంటుగ ఇప్పుడున్న ఒంటి అద్దె గదిలోంచి ఓ యాభై ఎక్కువైనా ఓ రెండు గదులున్న ఇంట్లోకి మారిపో. పాయింట్ నెంబర్ త్రీ. అన్నిటినీ మించి నిన్నటి నీ ఆటంబాంబ్ తాలూకు మంటలు చల్లా రాలంటే ఓ తారక మంత్రం ఉపదేశిస్తాను. చెవిని ఇలా తే" అని రెండే రెండు మాటలు చెప్పాడు.

నగం నచ్చీ నగంనచ్చని స్థితిలోనేబయటికొచ్చేడు విష్ణుమూర్తి!

*** *** ***

ఇంటి కెళ్తూనే చొక్కా విప్పి కొంకీకి తగిలించి "భార్యామణీ" అని పిలిచాడు. కోపం తగ్గనిః కోమలాంగి వక్క దిగనే లేదు. నర్లెమ్మని బాత్‌రూంలోకి దూరాడు. ముఖం కడుక్కొచ్చి "కాఫీ" అన్నాడు.

"టేబుల్ మీదుంది" ముక్తనరిగా జవాబిచ్చింది భారతి. గటగటా తాగేసి మళ్ళీ చొక్కా వేసుకుని "వనుండి బయట కెళ్తున్నాను" గాల్లోకి చెప్పి బయట వడ్డాడు.

అక్టోబరు చివరి రోజులు. చిరుచలి నన్నగా శరీరాన్ని న్పృశిస్తోంది. వీధి దీవం దగ్గర నిలబడి ఆత్రంగా చొక్కా జేబు తడిమి చూశాడు. చదివాక, నంతోష్‌రావ్ చెప్పినట్లు మడతల్లో కూడా తేడా రానీకుండా తను అనలు చదవనే లేదనట్లు జేబులోనే ఉంచిన "షాక్ లెటర్" లేదు!

"థాంక్స్ గురూ!" అనుకుని పూల దుకాణం వైపు నడిచాడు.

తిరిగి వచ్చేనరికి కంచాలు నద్దుతోంది భారతి. పూల పొట్లాన్ని మాట్లాడకుండా అందించాడు. అంతకంటే నిశ్శబ్దంగా తీసుకుని తల్లో తురుముకుంది.

కాళ్ళు కడుక్కుంటూ అప్రయత్నంగానే చెత్త బకెట్‌వైపు చూశాడు. "ష్టా" ఓ అక్షరం ఉన్న కాగితం ముక్క. అలాగే కొన్ని వందల చిన్న చిన్న తుంవులు.. చిరిగిన ఉత్తరంలో భాగాలు!

నవ్వుకుని లోపలి కొచ్చాడు.

కంచంలో తనకిష్టమైన గుత్తి వంకాయ వేపుడు! తను బజార్నుంచి వంకాయలు తేలేదే అనుకుని 'ఏదో గుర్తుకొచ్చి మళ్ళీ నవ్వుకున్నాడు.

భోజనం దగ్గరకూడా మౌనం కట్ట తెగలేదు. నిండుగా ప్రవహిస్తూనే ఉంది.

తరువాత వళ్ళెంలో తాంబూలం. నమిలాక పెదాలు వండాక వంటింటి వని అయ్యాక కట్టుకున్న పాత చీర స్థానే తెల్ల చీర కనబడింది. మంచం మీద పాత దుప్పటి స్థానే కొత్త బెడ్‌షీట్.

ఇంకా వరద తగ్గని మౌనవు వర్షమే!

వెళ్ళి వడుకున్నాడు, ఓ మూలగా బెడ్ లైట్ పెట్టి ట్యూబ్ ఆర్పేసింది. టేప్ రికార్డర్‌ని నన్నగా 'రూంసౌండ్' గా ఆన్‌చేసింది.

"టిక్..టిక్..టిక్.."పాట వస్తోంది.

ఒకళ్ళ భావం ఒకళ్ళకి అర్థం అవుతోంది. ఒకళ్ళ పిలుపులు ఒకళ్ళని అందిపుచ్చుకొమ్మంటున్నాయి. చేయి చాస్తే అందేంత దూరం!

ఇద్దరి మధ్యా స్ప్లిట్ సెకెండ్ ... ఒక్క క్షణపు ఆలోచన శూన్యమైతే ఓ జీవిత కాలం పాటు ఎడబాటు!

గాజులు కావాలనే శబ్దం చేశాయి. విష్ణు కాలు అప్రయత్నంగానే భారతి పాదాన్ని తీ కొంది!

'ఒక్క క్షణం ఎందుకో విష్ణుమూర్తి కి నంతోష్‌రావ్ మాటలు గుర్తొచ్చాయి. "చదవలేదన్నట్టుగా నువ్వా.. ఆయన చదవనే లేదని తనూ. ఇలా ఎన్ని రంగాలు దాటక పోతే జీవిత నాటకం రంజుగా సాగుతుంది."

మెల్లిగా చెయ్యి చాపి టేప్ రికార్డర్‌ని ఆఫ్ చేశాడు విష్ణుమూర్తి. అంతకంటే నిశ్శబ్దంగా చేతి. కందేంత దూరంలో ఉన్న బెడ్ లైట్‌ని నిద్ర పోమంది భారతి! చిక్కనైన ఆ చీకట్లో నద్దుకున్న 'దాంపత్య దీవం' నిలిచి వెలుగుతోంది! ●

## మినీకథ శుభాకాంక్షలు

దామెర్ల రమాప్రభ

**1987** లోనే ప్రమోషన్ కొట్టెయ్యాలని ఓ బుట్టెడు వళ్ళు కొనుక్కుని నూర్యోదయానికి మునుపే ఆఫీనర్ ఇంటికి వెళ్ళాడు నుబ్బారావు. తలుపు తట్టగానే అప్పుడే తలస్నానం చే°సి వచ్చిన మునలాయన తలుపు తీశాడు.

"నమస్కారం, సార్! మాఆఫీనర్ గార్కి దనరా శుభాకాంక్షలు చెవుదామని వచ్చాను." వళ్ళికిలించాడు నుబ్బారావు.

"ఏ°స!" తలాడించాడు మునలాయన అర్థంగాక.

"మీ అబ్బాయి గారికి నేనంటే చాలా ఇష్టమండీ!" మళ్ళీ వళ్ళన్నీ చూపించాడు.

"మాఅబ్బాయికా?" ఆశ్చర్యంగా అడిగా డాయన.

"మాఆఫీనర్ గారు మీ అబ్బాయే కదండీ! చూడగానే కనబడుతుందిగా, అంతా అదే పోలిక. ఒకే ఒక తేడా హిః హిః!" ఈసారి గట్టిగాః నవ్వాడు నుబ్బారావు.

"వాట్ ఆర్ యూ టాకింగ్!" కోవంగా అడిగా డాయన.

నుబ్బారావు అదేం గమనించకుండా చెప్పుకుపోతున్నాడు తన ధోరణిలో— "మీకు విరబూ°సిన మల్లెపూల్లాంటి తెల్ల జుట్టు. మీ అబ్బాయికి- అదే మాఆఫీనరుకి నిగనిగ మెరి సే నల్లని జుట్టు. చక్కని వలువరన!" ఇంకా ఏదో చెప్పబోతున్న నుబ్బారావు మునలాయన ముఖం చూ°సి టక్కున ఆపేశాడు.

మునలాయన ముఖం కందగడ్డలా పెట్టుకుని నుబ్బారావునే మింగే సేటట్లు చూస్తున్నాడు.

'మధ్యలో ఈయన కెందుకింత కోవం!' మననులోనే తిట్టుకుంటూ "సార్, మీ అబ్బాయిని పిలుస్తారా!" ఎలాగో అన్నాడు గొంతు పెగల్చుకుని.

"యూ గెటవుట్!" మెడ వట్టి గెంటినంత వని చేశాడు మునలాయన.

"ఇదేంటయ్యా, వాచ్‌మెనూ! మాఆఫీనర్ని చూద్దామంటే వదలడేంటీ మునలాయన?" మెల్లగా వాచ్‌మెన్ దగ్గర చేరాడు నుబ్బారావు.

"మునలాయ నెవరండీ! మీ రిప్పుడు మాట్లాడింది మీ ఆఫీనర్ గారితోనే. ఇప్పుడే స్నానం చే°సి వచ్చారులా ఉంది. ఇంకా రంగు వేసుకోలేదు. కట్టుడు వళ్ళు పెట్టుకోలేదు!" వాచ్‌మన్ జవాబు. ★

